# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

గురువారం
30 అక్టోబర్ 2025




# అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

## కమిషనర్ ఎన్.మౌర్య.



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వర్షాల వలన తిరుపతి నగరంలోని ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని స్కావేంజర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ, మారుతినగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. తుఫాన్ వలన గుంతలు పడ్డ రోడ్లు, మురుగునీటి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల వలన అక్కడక్కడా నిలబడ్డ వర్షపు నీటి వలన అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎక్కడ వర్షపునీరు, చెత్త లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. వర్షపు నీరు ఆగిన్న ప్రాంతాల్లో మలాథిన్ పిచికారీ చేయాలని, ఆయిల్ బాల్స్ వేసి గోమల లార్వా వృద్ధి చెందకుండా చూడాలని తెలిపారు. శుభ్రం చేరిన ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని వార్డుల్లో ప్రతిరోజూ పాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. వర్షం వలన పాడైనా రోడ్లు, మురుగునీటి కాలువల ను మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట 33 వ వార్డు కార్పొరేటర్ దూది కుమారి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, డి.ఈ లు రాజు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# సమ్మె కాలం వేతనాలు సకాలంలో చెల్లించాలి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 29 :** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని పి వెంకటేష్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోరారు.తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం

- తెలంగాణ సామాగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలం వేతనాలు సకాలంలో చెల్లించాలి

వేతనాలు వెంటనే చెల్లించాలని పి వెంకటేష్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ధన్వాడ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ముందు ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య కోసం ఉద్యమం చేసినప్పుడు వారి ఉద్యమాన్ని విరమింప చేసే సమయంలో ప్రభుత్వానికి సంబంధించిన పెద్దలు సమ్మె కాలం వేతనం తో పాటు నాన్ ఫైనాన్షియల్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.కానీ ఇప్పటివరకు కనీసం సమ్మె కాలం వేతనం కూడా ఇవ్వలేదని ఆయన వాపోయారు ఇప్పటికైనా సమ్మె కాలం వేతనం చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, నాయకులు కుమ్మరి వెంకట్రాములు , శ్యాం ప్రసాద్, రాజేశ్వరి, గోవిందమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డి ఎం హెచ్ వో

**నేటి సాక్షి, నల్లబెల్లి అక్టోబర్ 29 :** నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, మందులను పరిశీలించారు ఈ సందర్భంగా డీ ఎం హెచ్ వో సాంబశివ మాట్లాడుతూ నల్లబెల్లి వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రస్తుత మొంథ తుఫాన్, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని , అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, నిఖిల, హెచ్ ఏ కృష్ణ, ఫార్మసిస్ట్ రంగారావు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కరే పోస్ట్ మాస్టర్ అధికారి ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి

## ఎం నొంపల్లి గ్రామస్తుల వినతి....



**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 29 :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో వృధ్యాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్ లబ్దిదారులకు ఇద్దరు పోస్ట్ మ్యాన్ లా ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఇద్దరి ద్వారా పంపిణీ చేయడం వల్ల లబ్దిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈయన ఒక రోజు ఆయన ఒక రోజు రావడం ద్వారా ప్రజలు పెన్షన్ కోసం వేచిచూడాలి. అలాగే మంచాల పైన ఉన్న వారికి కూడా వీళ్ళు ఇవ్వడం లేదు గ్రామ పంచాయితీ దగ్గరకే వచ్చి తీసుకోవాలని చెబుతున్నారు.లబ్దిదారుల కుటుంబ సభ్యులు ఆటోలల్లో తీసుకొని వెళ్లి ఇప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున మా గ్రామ ప్రజల తరుపున ప్రభుతాన్ని, జిల్లా కలెక్టర్, ఎంపీడీఓ గారిని వేడుకుంటున్నాము వెంటనే ఒక్కడే పోస్టుమాస్టర్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని ఈ రోజు పంచాయతీ కార్యదర్శి బాలస్వామి గారికి వినతిపత్రం ఇచ్చి కోరుతున్నాము.

# ప్రజలకోసం పనిచేసే వారినే గెలిపించండి

## అర్బన్ బ్యాంకు డైరెక్టర్ అభ్యర్థుల ప్రచారం



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**కరీంనగర్ – జగిత్యాల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో పనిచేసే నాయకులు, సమర్థులను ఎన్నుకోవాలని డైరెక్టర్ అభ్యర్థులు కూసరి అనిల్, మునిపల్లి ఫణిత, గాదే కార్తీక్, అక్కెనపల్లి కాశినాథం లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. నల్లా గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కూసరి అనిల్ కుమార్, సిలిండర్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని మునిపల్లి ఫణిత, గ్లాస్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అక్కెనపెళ్ళి కాశినాథంలు ఓటర్లను కోరారు బుధవారం అనిల్, ఫణిత, కాశినాతం, కార్తీక్ లు జగిత్యాలలో ప్రచారం నిర్వహించి, ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నవంబర్ 1 న జరిగే పోలింగులో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని మాకు మద్దతు తెలిపి గెలిపించాలని వారు కోరారు.

# కోదాడలో భారీ వర్షం.. కూలిపోయిన ఇంటి ప్రహరీ గోడ



**నేటి సాక్షి కోదాడ :**ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కోదాడలో కురుస్తున్న భారీ వర్షానికి పట్టణంలోని 18వ వార్డులో గల మునుగోటి అప్పారావు ఇంటి ప్రహరీ గోడ కూలిపోయింది.వరద నీరు ఇంట్లోకి వస్తున్నాయని,ఇంట్లో నుంచి బయటకు రాలేక పోతున్నామని,వెంటనే మున్సిపల్ అధికారులు సహాయక చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కోరారు...

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## ఎస్సై వీ. గోవర్ధన్



**నేటి సాక్షి,నల్లబెల్లి అక్టోబర్ 29 :** మొంథా తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి ఎస్సై వడిచర్ల.గోవర్ధన్ బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు మండల ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకరాదని. పాత భవనాలు, గోడలు ప్రమాదకరంగా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. వాగులు, లోతట్టు ప్రదేశాలలోకి వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, లేనిపక్షంలో ఇళ్లలోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాలలకు ఇప్పటికే సెలవులు ప్రకటించబడినందున ఇంట్లోనే ఉంచాలని సూచించారు.

# శబరికి పాదయాత్ర కు తరలి వెళ్లిన అయ్యప్ప స్వామి భక్తులు



**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 29 :** మరికల్ గురుస్వాముల ఆశీస్సులతో మరికల్ కుసురు రవి పాదయాత్ర గురుస్వామి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రం నుండి శబరిమల మహాపాదయాత్ర 8 మంది స్వాములు 1160 కిలోమీటర్లు కాలినడకన బుధవారం రోజు శబరిమల వెళ్లడం జరిగింది. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మరికల్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు తదితరులు హాజరయ్యారు.

# పోగొట్టుకున్న మొబైల్ తిరిగి బాధితునికి అప్పగింత



**నేటి సాక్షి గన్నేరువరం బుర్ర అంజయ్య గౌడ్ :** గన్నేరువరం మండలంలో పోగొట్టుకున్న CEiR సి ఈ ఐ ఆర్, టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకొని తిరిగి బాధితునికి అప్పగించిన గన్నేరువరం ఎస్సై జి నరేందర్ రెడ్డి మరియు పిసి సాయి ప్రేమ్ గత కొన్ని రోజుల క్రితం ఆసరి పరుశరాములు తండ్రి లింగయ్య అనే వ్యక్తి గన్నవరం మండలంలో తమ ఫోను పోగొట్టుకున్నాడని ఫిర్యాదు చేయగా గన్నేరువరం పోలీస్ కానిస్టేబుల్ సాయి ప్రేమ్ ఆ ఫిర్యాదును స్వీకరించి, www, ceir, gov, in, అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క, ఐ ఎం ఈ ఐ నెంబర్ ను ఎంటర్ చేసి బ్లాక్ చేశారు అట్టి ఫోన్ లో ఈ వెబ్సైట్ ద్వారా దొరికిన వ్యక్తి వివరాలతో కూడిన సమాచారం గన్నేరువరం పోలీసులకు చేరింది సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుండి ఫోన్ స్వాధీనం చేసుకొని పోగొట్టుకున్న బాధితునికి ఫోను అందజేయడం జరిగిందని ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గన్నేరువరంలో భారీ వర్షం



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండలంలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వరి ధాన్యం తడిసి ముద్దయింది రైతులు పేర్కొన్నారు ఇప్పటికైనా తూకం వేసి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

# వర్షంలో రోడ్డు భద్రత కోసం కృషిచేసిన...

**బిఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి మారపంగు**



**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట (బి. ఆర్. నాయక్ ) అక్టోబర్ 29:** మహబూబాబా ద్ జిల్లా నరసింహుల పేట మండలంలో ఎడతెరిపి వర్షం కురుస్తున్న వేళ ముంగిమడుగు నుండి నర్సింహులపేట ప్రధాన రహదారి పై కురుస్తున్న వేళ ఎలాంటి ప్రాణాలు నష్టం జరగకుండా ప్రజల భద్రత కోసం కృషి చేస్తున్న బి ఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి మారపంగు వీరన్న ప్రశంసలు అందుకున్నారు. వర్షపాతం కారణంగా రహదారిపై నీటి ప్రవాహం పెరిగి వాహనదారులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉండడంతో వీరన్న ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేసి ప్రజలను సురక్షిత మార్గాల వైపు దారి మళ్ళించారు అలాగే ప్రజలకు వాహనదారులకు సౌకర్యం కలిగేలా సహాయం అందిస్తూ స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న సోషల్ మీడియా ప్రతినిధి వీరన్న స్థానికుల అభినందనలు అందుకున్నా రు. వర్షం బురద పట్టించుకోకుండా ప్రజల కోసమే కష్టపడిన వీరన నిజమైన ప్రజాసేవకుడు అని అభిప్రాయపడ్డారు.

# డయల్ యువర్ నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యక్రమం

**కాంటాక్ట్ నంబర్ 0850 6281182**

**నవంబర్ 03వ తేదీ 11:00 to 12:00 వరకు....**

**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 29 :** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం నవంబర్ 3వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు IPS గారులిస్వయంగా ప్రజల ఫిర్యాదులు, సూచనలు, అభ్యంతరాలు స్వీకరించి తక్షణ పరిష్కార మార్గాలను సూచిస్తారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీ గారితో పంచుకోవడానికి ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. తేదీ: 03-11-2025 సమయం: ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు ఫోన్ నంబర్: 0850 6281182 ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్ తెలిపారు.

# మరికల్ ఆర్టీసీ బస్టాండ్ చిత్తడే.. చిత్తడి....

**పట్టించుకోని ఆర్టీసీ అధికారులు...**



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వర్షానికి చిత్తడే చిత్తడిగా మారింది. కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండు చిత్తడిగా మారి గుంతల మయంగా మారింది. వర్షం కురిస్తే చాలు మరికల్ ఆర్టీసీ బస్టాండ్ బురదమయంగా మారుతుందని పలు ప్రజాసంఘాల నాయకులు గతంలో పలుసార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించిన పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో మరమ్మత్తు పనులు చేపట్టాలని పలు ప్రజాసంఘాల నాయకులు అధికారులను కోరుతున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నేటి సాక్షి (జిన్నారం) :** జిన్నారం మున్సిపాలిటీ జిన్నారం, ఉట్ల గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన వ్యవసాయ సహకార సంగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు, కేంద్రాన్ని స్థానిక మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించినఏ పీ ఎం సతీష్. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్న రైతు ప్రభుత్వమని తెలిపారు. కావున రైతులు అందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు మేలు జరిగే విధంగా 500 రూ బోనస్ తో మంచి లాభాలతో రైతుల కుటుంబాలు సంతోషంగా చూడాలని ప్రభుత్వ ఉద్దేశమని, రైతే రాజుగా తెలంగాణ రాష్ట్ర వెన్నుముక్కగా చూడాలన్నదే ప్రభుత్వం నిర్ణయం. రైతులు అందరూ ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హార్దిక అభివృద్ధి సాధించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, ఊట్ల మాజీ సర్పంచ్ శివరాజు, ఉప సర్పంచ్ జింకల రవి, వీరభద్ర స్వామి ఆలయ డైరెక్టర్ పూజారి కృష్ణ, మహేందర్ రెడ్డి, జాంగిరీ రెడ్డి, మొత్త కృష్ణ, పట్నం శ్రీనివాస్, నాగరాజు, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, మహేష్గంగు రాజు, సీతారాం, శంకరయ్య, శ్రీనివాస్, నాయకులు ఐకెపి సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు) :** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



ఈ నెల 31న డి ఈ ఓ కార్యాలయం ముందు ధర్నా

**నేటి సాక్షి నారాయణపేట అక్టోబర్ 29 :** తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఈ నెల 31న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ఆయా జిల్లాలోని డి ఈ ఓ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నో ఆశలు చూపించి పని చేసుకున్న చరిత్ర తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని ఆయన తెలిపారు. అధికార ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల రూపాయలు చెల్లిస్తామంటూ వాగ్దానాలు చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా చెల్లించ లేదన్నారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు కోడిగుడ్ల బిల్లులు వంట సామాగ్రి తో పాటు యూనిఫామ్ లు అందజేయాలని ఆయన కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ధన్వాడ మండల ఎంఈఓ గాయత్రి మేడమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి ఆందోళన కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాలు యువ నాయకులు సహకరించాలని కోరారు. 31న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బందుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదన భోజన కార్మికులు కే లక్ష్మి సువర్ణ, అంజమ్మ, అనురాధ, షాహినా బేగం, తదితరులు పాల్గొన్నాం

# బకాయిల భారం నుండి విద్యార్థులను ఆదుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ జగిత్యాల**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8500 కోట్లు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ పేద విద్యార్థులను ఆదుకోవాలని ఈ రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వివిధ షాపులలో దుకాణంలో బిక్షటణ చేయడం జరిగింది. గత మూడు 4 సంవత్సరాల నుంచి విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు అందించడంలో గతంలో బిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తుందని చదువులు పూర్తి అయిన సర్టిఫికెట్లు పొందాలంటే పెండింగ్ బకాయిలు చెల్లించి తమ సర్టిఫికెట్లను తీసుకువెళ్లాలని విద్యార్థులకు ప్రవేట్ ప్రభుత్వ విద్య సంస్థల యాజమాన్యాలు చెప్పడంతో పేద విద్యార్థులు అయ్యోమాయనకి గురవుతున్నారు. పై చదువులు చదవాలంటే చదువులు సాగేదెట్లా ఒకవైపు బి.ఎ.స్ పాఠశాలలో అనుమతించక పోవడంతో ఇప్పటికే ఎస్సీ ఎస్టీ విద్యార్థులు జగిత్యాలలో రోడ్డు ఎక్కిన వైనం ప్రభుత్వానికి కనబడడం లేదా ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. కానీ ప్రభుత్వం ఇప్పటికీ దీనిపై విద్యా సంస్థలకు ఎటువంటి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ పట్టణ మరియు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు గణేష్, రేవంత్, షాకీబ్, సోహెల్ సమితి నాయకులు చరణ్, మణిదీప్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# వాగులో కొట్టుకుపోయిన మున్నాని కాపాడిన ఎస్సై జీవి చౌదరి



**ఎస్సై కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** పర్చూరు పట్టణానికి చెందిన మున్నా అనే యువకుడు పర్చూరు%-%గుంటూరు రోడ్డులోని బ్రిడ్జి సమీపంలో వాగులో కొట్టుకుపోయిన ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న పర్చూరు ఎస్ఐ జి.వి. చౌదరి తన పోలీస్ సిబ్బంది మరియు ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తక్షణ చర్యలు ప్రారంభించారు. వాగులో నీటి ప్రవాహం ఉద్ధృతంగా ఉన్నప్పటికీ ఎస్ఐ చౌదరి ధైర్యంగా వాగులోకి దిగి, బృందం సహకారంతో యువకుడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం మునిని పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ఎస్ఐ చౌదరి, పోలీస్ సిబ్బంది చూపిన సేవా మనసు, ధైర్యసాహసం ప్రజల ప్రశంసలను పొందాయి. ఈ ఘటనపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందిస్తూ, ఎస్ఐ చౌదరి చేసిన సాహసోపేత చర్య ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుండటం గర్వకారణమని ఆయన అన్నారు. తక్షణ స్పందనతో యువకుడి ప్రాణాలను కాపాడిన ఎస్ఐ చౌదరి, పోలీస్ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
30 అక్టోబర్ 2025



# అనుమతి లేకుండా అదనపు అంతస్తులు

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అందిన కాడికి ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు
- టౌన్ ప్లానింగ్ అధికారుల అండతో అక్రమ నిర్మాణాలు



**నేటి సాక్షి గండిపేట్. మండల్ ప్రతినిధి,అక్టోబర్ 29 :** బండ్లగూడ జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండ్లగూడ గ్రామంలో అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోయి అదనపు అంతస్తులను అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. కార్పొరేషన్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణ దారుల నుంచి టౌన్ ప్లానింగ్ భారీ ముడుపుల అందుకోవడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నరనే విమర్శలు వెలువెత్తు తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి ముడుపులు అందుకొని అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు బిల్డర్లు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఒక్కో బిల్డర్ నుంచి లక్షలాది రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తమను ఎవరేం చేస్తారో అనే ధీమాతో ఉన్నతాధికారులను కూడా మచ్చిగా చేసుకొని వాటాలు అందుకుంటున్నారని బహిరంగ విమర్శలున్నాయి. గత కొన్ని రోజుల క్రితం నార్సింగి పురపాలక సంఘం పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారిని లక్షలాది రూపాయలు వసూళ్లకు పాల్పడి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కినగాని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు యదేచ్ఛగా వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఐక్యత దివాస్ వారోత్సవాలు



- డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఐక్యత దివాస్ వారోత్సవాలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** మండలంలోని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యత దివాస్ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద ఆధ్వర్యంలో విజిలెన్స్, విద్యార్థుల బాధ్యతలు గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య ఆదేశాల మేరకు మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు కే.వరలక్ష్మి,పి.రేణుక పాల్గొన్న వారు మాట్లాడుతూ బాల్యవివాహాలు డ్రగ్స్ వాడకం వాటి శిక్షలు అవినీతి, సైబర్ క్రైమ్ వంటి ముఖ్యమైన విషయాలను క్షుణ్ణంగా వివరించారు విద్యార్థులు భావితరాల్లో దిశ నిర్దేశంగా నడుచుకోవాలని దేశ ఐక్యతకు పాటుపడాలని అదేవిధంగా దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. పోలీస్ సిబ్బంది తెలిపిన విషయాలను పాటించి సొంత ఊరికి,కళాశాలకు మంచి పేరు తేవాలని కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజేశారు. చివరగా మహిళా పోలీస్ వారికి ప్రిన్సిపల్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్–ఎస్ డాక్టర్ సి.మంగళ గౌరీ ,ఐక్యూఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# సౌదీ అరేబియాలో జగిత్యాల జిల్లా వాసిపై 'మత్లూబ్' కేసు

**నేటి సాక్షి జగిత్యాల (పూరెల్ల బాపు) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాస్ కు 'ఫైనల్ ఎగ్జిట్' (దేశం వదిలి వెళ్ళడానికి అనుమతి) లభించక సౌదీ అరేబియా రాజధాని రియాద్ లో చిక్కుకుపోయిన సంఘటన జరిగింది. 12 వేల సౌదీ రియాళ్ళు (రూ.2 లక్షల 80 వేలు) దొంగతనం జరిగిందని యజమాని ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ పై 'మత్లూబ్' (వాంటెడ్ బై పోలీస్) కేసు నమోదైంది. బీపీ, నరాల సమస్యతో బాధపడుతున్న శ్రీనివాస్ ను సౌదీ నుంచి ఇండియాకు వాపస్ తెప్పించాలని అతని కుమారుడు గాజుల సాయికిరణ్ మంగళవారం హైదరాబాద్ 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహ్మద్ బషీర్ అహ్మద్ లు ఆయనకు మార్గదర్శనం చేశారు. 2017 లో ఆజాద్ వీసాపై సౌదీ వెళ్లిన గాజుల శ్రీనివాస్ గత ఎనిమిది ఏళ్లుగా అక్కడే ఉన్నాడు. భారత్ కు వాపస్ వెళ్ళడానికి అడ్డంకిగా ఉన్న 'మత్లూబ్' కేసు తొలగించేందుకు సహకరించాలని అతను రియాద్ లోని ఇండియన్ ఎంబసీకి ఇదివరకే రెండుసార్లు విజ్ఞప్తి చేశాడు.






## హురూబ్'-మత్లూబ్'

సౌదీ అరేబియాలో 'కఫీల్' (స్పాన్సర్ / యజమాని) కి తెలుపకుండా ప్రవాసి ఉద్యోగి పనికి గైరుహాజరు కావడం, పారిపోవడాన్ని అరబ్బీలో 'హురూబ్' (పారిపోయిన ప్రవాసి ఉద్యోగి) అంటారు. సౌదీ చట్టాల ప్రకారం ఉద్యోగి పారిపోయిన సందర్భాలలో యజమాని 'జవజత్' (పాస్ పోర్ట్, ఇమ్మిగ్రేషన్ శాఖ) అధికారులకు ఫిర్యాదు చేస్తే ప్రవాసి ఉద్యోగిని 'హురూబ్' గా ప్రకటిస్తారు. కొందరు యజమానులు పారిపోయిన ఉద్యోగులపై దొంగతనం, ఆస్తి నష్టం లాంటి 'మత్లూబ్' (పోలీసు కేసు) నమోదు చేస్తుంటారు. దురుద్దేశం కలిగిన కొందరు 'కఫీల్లు' పారిపోయిన ఉద్యోగులను పీడించడానికి 'మత్లూబ్' వ్యవస్థను ఒక ఆయుధంగా వాడుకుంటున్నారు. ఉద్యోగులకు సరైన భోజనం, వసతి లేకపోవడం, వేతనాలు చెల్లించకపోవడం, అధిక పనిగంటలు, యజమాని సెలవు మంజూరు చేయకపోవడం, యజమాని వేధింపులు, హింసలను, అమానవీయ ప్రవర్తన తట్టుకోలేక పారిపోతుంటారు. 'మత్లూబ్' (పోలీస్ కేసు) ఉన్నవారికి ముందున్నవి రెండు మార్గాలు.. యజమాని కేసు వాపస్ తీసుకోవడం లేదా పోలీసుల ముందు లొంగిపోయి న్యాయ పోరాటం చేయడం. రియాద్ లోని ఇండియన్ ఎంబసీ, జిద్దా లోని ఇండియన్ కాన్సులేట్ కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందిస్తుంది. అయినా కార్మికులు న్యాయ పోరాటం చేయడం అంత సులువు కాదు.

# కథలాపూర్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**నేటి సాక్షి, కథలాపూర్ :** కథలాపూర్ మండలంలోని పెగ్గర్ల, ఊట్పల్లి, భూషణరావుపేట, చింతకుంట, రాజారాం తండా, లలో గల ఐకెపి మరియు ప్యాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం AMC చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్,ఎంపీడీవో శంకర్, ఎమ్మార్వో వినోద్ లు కలసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్లలో పోసిన వరి ధాన్యం తడవకుండా ఉండేలా రైతులకు పత్రలు అందుబాటులో ఉంచవలసిందిగా ఆయా సెంటర్ల సిబ్బందికి తెలిపారు. అదే విధంగా రైతులు కూడా ఎప్పటికప్పుడు తమ ధాన్యపు కుప్పలను పరిశీలించుతూ అప్రమత్తంగా ఉండాలని, సెంటర్లో పోసిన ప్రతి ఆఖరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, దళారుల వద్దకు వెళ్లి ఆరు నెలలు చెమటోర్చి కష్టపడి పండించిన పంటను తక్కువ రేటుకు అమ్ముకోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆకుల శంకర్, జగన్ రావు, వాకిటి రాజారెడ్డి, కారపు గంగాధర్, రమేష్ నాయక్, CEO ఉషకోలా అరున్, తలారి మోహన్, గడ్డం స్వామి రెడ్డి, గడ్డం చిన్నారెడ్డి, గోపిడి మారుతి రెడ్డి, వేముల కృష్ణ, మాజీ సర్పంచ్ బైర మల్లేష్ యాదవ్, లోక నరసారెడ్డి,లవన్ రెడ్డి గణేష్ మార్గం శ్రీనివాస్ లింగారావు, బద్దం మహేందర్ రెడ్డి, లవన్ కుమార్, మండల కార్యవర్గ సభ్యుడు జవాజి రవి నియోజవర్గ ఎన్ఎస్ఈఐ ఇంచార్జ్ ఆకుల సంతోష్, ముదాం శేఖర్,పాల నవీన్ తిరుపతి నాయక్, అంజాగౌడ్, అలాగే భూషణరావుపేట గ్రామ కార్యదర్శి ఎండిగపూర్ దాసరి పెద్ద అంజయ్య జోడి సంతోష్ రెడ్డి తదితర గ్రామస్తులు, రైతులు, అధికారులు, పాల్గొన్నారు.

# ఎంపీడీవో శ్రీ పృథ్వీరాజ్ గారిని సన్మానించిన మరికల్ మండల విద్యాశాఖ అధికారి



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 29 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండలానికి నూతన ఎంపీడీవో గా వచ్చిన శ్రీ పృథ్వీరాజ్ గారిని ఈరోజు మరికల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి శ్రీ మిర్జా కలీముల్ల గారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది శ్రీ హరి ప్రసాద్ ఐ ఈ ఆర్ పి కోఆర్డినేటర్ గారు, శ్రీ శివకుమార్, శ్రీమతి అరుణ సీఆర్పీలు మరియు శ్రీ ప్రవీణ్ కుమార్ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ గారు పాల్గొనడం జరిగింది.

# బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి లో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నిత్య వ్యాయామం తో మెరుగైన ఆరోగ్యం..



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :** జగిత్యాల పట్టణ 25వ వార్డు తులసీనగర్ లో హనుమాన్ వ్యాయామశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి వ్యాయామశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్,చందా పృథ్వీ,జంబర్తి రాజ్ కుమార్, నాచుపల్లి రెడ్డి, రమణ,ఒంటిపులి రాము, వికాస్, దాము, వెంకట రమణ, వినయ్, రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన లిమాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , ఓ బి సి రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, న్ ఎం సి స్.సి సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

- శిశు విక్రయాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- అర్బన్ సిడిపిఓ మమత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, బ్లడ్ శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని మొదట పాప పుట్టి, రెండవసారి గర్భిణీగా ఉన్న లబ్ధిదారురాలు ఇంటికి బుధవారం అర్బన్ సీడీపీఓ మమత వెళ్లి, గృహ సందర్శన చేశారు. ఈ గృహ సందర్శనలో భాగంగా మమత మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన గంట లోపు ముర్రుపాలు పట్టించాలని, ఇటీవల కాలంలో అనేక రకాల శిశు విక్రయాలు జరుగుతున్నాయని, అది తీవ్రమైన నేరమని, ఎవరైనా శిశువులను విక్రయించేందుకు ప్రయత్నించినా, విక్రయించినట్లు తెలిసినా చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదేవిధంగా పుట్టేవారు పాప ఐనా, బాబు అయినా సమానంగా చూడాలని, లింగ వివక్షత చూపకూడదని, ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం మొహ్మద్, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్వాడీ టీచర్ అరుణ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

- యూసుఫ్ గూడ డివిజన్ ఇంచార్జి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, యూసుఫ్ గూడ డివిజన్ ఇంచార్జి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తూ, పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, ప్రజా ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కన్నీళ్లు మిగిల్చిన తుఫాన్

- భారీ వర్షాలతో వందల ఎకరాల్లో నేలకొరిగిన వరి పొలాలు..
- నల్లబారిన పత్తి ,నేలకొరిగిన మిర్చి ..
- ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న రైతులు..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 29 :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మాయదారి తుఫాన్ రైతులను నిండా ముంచింది.. మొంథా తుపాను ప్రభావం వలన మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరప లేకుండా కురిసిన వర్షానికి కూసుమంచి మండలంలోని కూసుమంచి , గట్టుసింగారం ,పాలేరు , తురకగూడెం , జజ్జులరావు పేట ,పెరికాసింగారం , ఎర్రగడ్డ తండా ,దుబ్బతండ వంటి దాదాపు అన్ని గ్రామాలలో వరి పంట పొలాలు నీటితో నిండిపోయాయి.. దీంతో వందల ఎకరాలలో కోతలకు వచ్చిన వరి పొలాలు నేలకొరిగాయి.. ఇప్పటికే గత వారం రోజులుగా ఏదో ఒక సమయంలో రోజు కురుస్తున్న వర్షాలతో దెబ్బతిన్న రైతులు తుఫాన్ కారణంగా పూర్తిగా కుదేళ్ళయ్యారు.. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉన్న రైతులకు తుఫాన్ కన్నీరునే మిగిల్చింది..

### నల్లబారిన పత్తి చేనులు.. నేలకొరిగిన మిర్చి..

ఏడాది ప్రారంభంలోనే విడువని వర్షాలతో పత్తి దెబ్బతిన్నది .. కనీసం పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందని ఆశలు పెట్టుకున్న రైతులకు మొంథా తుఫాన్ ఆ ఆశలను కూడా గల్లంతయ్యాయి.. తుఫాన్ కారణంగా పత్తి కాయలు నల్లభారడంతో , ఎందుకు పనికి రాని పరిస్థితి ఏర్పడింది.. మిర్చి రైతులకు పరిస్థితి కూడా అగమ్యగోచరంగా తయారైంది.. వేల రూపాయల పెట్టుబడి నీటిపాలైంది.. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి రైతులు కోరుతున్నారు..

దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన ఏఓ వాణి..

మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న వరి పొలాలను కూసుమంచి వ్యవసాయ అధికారి రామడుగు వాణి పరిశీలించారు.. ప్రాథమికంగా సుమారు 1200 ఎకరాల్లో వరి నేలకొరిగిందని తెలిపారు.. దెబ్బతిన్న వరినీ పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు..

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

- కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 29 :** కోటకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్,కన్వీనర్ మరియు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకొని గ్రామంలో బాల్య వివాహాల నిషేధానికి, పిల్లలపైన అఘాయిత్యాలు మొదలైనవి జరగకుండా చూసుకోవలసినటువంటి బాధ్యత ఈ కమిటీ పైన ఉన్నది అని తెలియజేసినారు.. ఇట్టి బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్గా ప్రత్యేక అధికారి, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్, కమిటీ సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్,మహిళా సంఘాల సభ్యురాలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, యువజన సంఘాల నుంచి ఒకరు, మత పెద్దల నుంచి ఒకరు, ఎన్జీవో ల నుంచి ఒకరు, పిల్లల తల్లిదండ్రుల నుంచి ఒకరు, బాలల సంఘాల నుంచి ఒక బాలుడు,ఒక బాలికలను రొటేషన్ పద్ధతిలో ఎన్నుకుంటారు అని తెలియజేయడం జరిగింది ఇట్టి సమావేశంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి గారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభంజన్ రావు గారు, పురోహితులు పద్మనాభరావు గారు, మహిళా సంఘం సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## నిత్య సరుకులు పంపిణీ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** మాజీ సైనికులు అబ్దుల్ రజాక్ జ్ఞాపకార్థం గా గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామానికి నిరుపేదలకు ఎంతో సహా సహాయ సహకారాలు అందిస్తున్నారు .ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలో ముందా తుఫాన్ రావడంతో బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామపంచాయతీలో గృహాల వద్ద నీరు నిలిచిపోయి నిరుపేదలు అవస్థలు పడుతున్నారు వారికి రోజు వారి కూలీ కూడా రావడం దిగనంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న హైదరాబాదు వలి సహకారంతో పదిమంది నిరుపేదలకు నిత్య సరుకులు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు కూడా నిరుపేదలను గుర్తించి వారికి చేయూత కల్పించి నిరుపేదలకు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షేక్ నయిముల్లా, షేక్ సత్తార్ , సయ్యద్ బుడా తదితరులు ఉన్నారు..


## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన నూతన డిపివో



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గ్రూప్ -1 నియామకాల లో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన డిపివో వై. రేవంత్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ నేపథ్యంలో నూతన డిపివో గా ఉద్యోగం సాధించినందుకు అభినందించారు. ఈ సందర్బంగా నూతన డిపివోకు అంకితభావంతో విధులు పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రజలకు కలెక్టర్ ఆదేశాల మేరకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

## వర్షంతో శిధిలమైన ఇల్లు

### అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీ వ్యక్తి



**నేటి సాక్షి మహబూబాసాక్షి మహబూబాబా ద్ (బి.ఆర్. నాయక్) అక్టోబర్ 29 :** మహబూబాబా ద్ జిల్లాలో శిరోల్ మండలం కంపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నివసిస్తున్న కొమ్ము ఉప్పలయ్య తండ్రి దుర్గయ్య తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈరోజు ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం కారణంగా ఆయనకు ఉన్న పాత శిధిల గృహం కూలిపోయింది. ఇప్పటికే ఆ ఇంటి నిండా వర్షపు నీటితో ఉండిపోవడంతో ఆయనకు ఉండడానికి స్థలం లేకపోవడంతో పాటు తినడానికి ఆహారం కూడా లేక తీవ్ర అవస్థలు పడుతున్నాడు. ప్రభుత్వం మరియు స్థానిక అధికారులు ఈ పరిస్థితిని గమనించి కొమ్ము ఉప్పలయ్యకు తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన నూతన ఎంపిడిఓ లు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** గ్రూప్ -1 నియామకాల లో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎంపిడిఓలు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు, ఈ నేపథ్యంలో నూతన ఎంపిడివో లను అభినందించారు. ఈ సందర్బంగా నూతన ఎంపిడివో లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రజలకు చేరవేస్తూ అంకితభావంతో విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్, డిపివో మదన్ మోహన్, పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
30 అక్టోబర్ 2025


# ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కలెక్టరేట్ కి వినతి

- కలెక్టరేట్ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి విభాగ జిల్లా నాయకులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా నాయకులు అవారి చందు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల కాలం అవుతున్న కనీసం ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉ ందన్నారు.సకాలం లో ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించని కారణంగా విద్యార్థులు పై చదువులకు వెళ్ళలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.సీఎం సొంత శాఖ పరిస్థితి యే ఇలా ఉంటే ఇగ మన రాష్ట్ర పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు.మంత్రులకు కమిషన్ ల మీద ఉన్న ప్రేమ విద్యార్థుల చదువుల పైన లేక పోవడం దారుణం అన్నారు.తెలంగాణ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగ నాయకులు వెంకటేష్,సన్నిత్ రావు, నేరెళ్ళ మహేష్ , రేవెళ్ళ సూర్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# అలుగుపారుతున్న పాలేరు రిజర్వాయర్



- మండలంలో భారీ వర్షాలతో నిండుకుండలా చెరువులు , కుంటలు.

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 29 :** రెండు రోజులుగా ఎడతెరపకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి భారీగా వరద చేరడంతో కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం మత్తడి దూకుతుంది.. బుధవారం ఇరిగేషన్ ఎస్సీ మంగళంపూడి వెంకటేశ్వర్లు పాలేరు రిజర్వాయర్ ను సందర్శించారు.. అన్ని గేట్లు ఓపెన్ కావడంతో దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు.. దాదాపు అన్ని గ్రామాల్లోని చెరువులు , కుంటలు మత్తడి దూకుతూ నిండు కుండలా మారాయి.. ఖరీఫ్ సీజన్ ముగిసే సమయానికి చెరువులు ,కుంటలు దాదాపు 75 శాతం నుండి 60 శాతానికి నీటి సామర్థ్యం తగ్గుతుంది.. కానీ ఈ ఏడాది పొడవునా వర్షాలు కురుస్తూనే ఉ ండడంతో ఇప్పటికీ చెరువులు నిండు కుండలా ఉన్నాయి. మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు ఎడతెరప లేకుండా కురిసిన వర్షానికి మరో సారి వాగులు , వంకలు ,చెరువులు కుంటలు మత్తడి దూకుతున్నాయి.

# ముంపు రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోండి

- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో పరిహారం ఇప్పిస్తామన్నారు
- మీరు అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇవ్వలేదు
- రాయలచెరువు ముంపు రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి
- ఒక ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి
- గత ప్రభుత్వంలోనే పరిహారం కోసం రెవెన్యూ సిబ్బంది ఫైళ్లను సిద్ధం చేశారు
- రాయలచెరువు వద్ద మీడియా సమావేశంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** "గత సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాయలచెరువు ముంపు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోండి నానీ .. మీరు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో చెరువు ముంపు రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామని ఇచ్చిన హామీని మీకు గుర్తు చేస్తున్నా.. మీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది.. ఇప్పటి వరకు ఆ రైతులకు పరిహారం అందలేదు.. గత ప్రభుత్వంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎమ్మెల్యే గా వుండగా రాయల చెరువు ముంపు రైతులను గుర్తించి వారి భూముల విస్తీర్ణం, సాగు చేసే పంటల వివరాలతో పరిహారం అందించేందుకు రెవెన్యూ సిబ్బంది తగిన రీతిలో ఫైళ్లను సిద్ధం చేశారు.. ఎన్నికలు సమీపించడంతో ఆ ఫైళ్లను పక్కన పెట్టారు.. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఫైళ్లను ముందుకు కదిలించి మూడు నెలల్లో పరిహారం అందేలా చేస్తామని రైతులకు మాట ఇచ్చారు.. తక్షణం రాయల చెరువు ముంపు రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నా" అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మీడియా ముందు వెల్లడించారు. మోంథా తుఫాను తాకిడికి రామచంద్రాపురం మండలం రాయలచెరువుకు చేరుతున్న వరదనీటిని పరిశీలించడంతో పాటు చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వరదలు వచ్చినపుడు రాయలచెరువు కట్టకు గండిపడితే అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వారం రోజులపాటు కట్టపై బస చేసి గండిని పూడ్చేంత వరకు ఇంటికి తిరిగిరాలేదని గుర్తు చేశారు. సుమారు ఒక లక్ష ఇసుక బస్తాలను కట్టకు అడ్డుగా వేసి గండిని పూడ్చడం జరిగిందని, ఆ గండి పూడ్చే క్రమంలో కట్ట తెగితే దిగువన వున్న గ్రామాలన్నీ జలమయమవుతాయన్న ముందు చూపుతో అందరినీ పునరావాస కేంద్రాలకు తరలించి వారం రోజుల పాటు వారికి ఏ లోటు లేకుండా చూడటం జరిగిందన్నారు. తన ప్రాణాలకు తెగించి చెరువుకట్ట గండిని పూడ్చి దిగువన వున్న గ్రామాలన్నింటినీ కాపాడిన ఘనత ఒక్క చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి దక్కుతుందన్నారు. వరదల సమయంలో మనుషులకే కాదు పశువులకు సైతం ఉచితంగా దాణా అందించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గ్రామాల్లో ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా ఆపద్భాం దవునిలా ఆదుకున్నారని, ఆ విషయం రాయలచెరువు పరిసర గ్రామాల ప్రజలను అడిగితే చెబుతారన్నారు.

**ప్రజల అవసరాలు తీర్చడానికే హెలి కాప్టర్**

గతంలో వరదలు వచ్చినపుడు రాయలచెరువు పూర్తిగా నిండికోవడం, తూము తెరవడానికి అవకాశం లేకపోవడంతో చెరువునీటిలో చుట్టు ప్రక్కల గ్రామాలన్నీ మునిగిపోయాయని, చాలా చోట్ల రహదారులు కోతకు గురై వంకలు దాటనీయకుండా వరదనీరు పారుతుండటంతో గ్రామాల మధ్యన రాకపోకలు నిలిచిపోయాయి. ఆ సమయంలో గ్రామాల నుంచి బయటకు రాలేక తినడానికి ఆహారం దొరక్కుండా ఇబ్బందులు పడుతున్న వారికి సాయం చేయడంతో పాటు వారి అవసరాలను తీర్చడానికి హెలికాప్టర్ వినియోగించాల్సి వచ్చిందన్నారు. తుఫాను సమయంలో మోకాలిలోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లి ఆపదలో వున్న వారెవ్వరికీ ఒక కేజీ బియ్యం కూడా ఇవ్వకుండా ఒట్టి చేతులతో దండంపెట్టి తిరిగిరావడం తమకు తెలియదని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని మీడియా ప్రతినిధులతో చేసిన విమర్శలకు ఇలా సమాధానం ఇచ్చారు. తమ చేతనైనంత వరకు ప్రజలకు సాయం చేసామని, ప్రజలు అధికారం వారికి ఇచ్చినపుడు ఆయన ఎంత వరకు సాయం చేయగలరో అంతవరకు చేయాలే కానీ గతంలో ప్రజలకు సాయం చేసినవారి పట్ల విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎ వి బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, తాతిరెడ్డి వెంకట రెడ్డి,పెరుమాళ్ళ రెడ్డి,సిద్దారెడ్డి,పార్టీ నేతలు భానుకు మార్‌రెడ్డి, బండి నిరంజన్ రెడ్డి,టి.గిరిధర్‌రెడ్డి, ముచ్చే లిభాస్కర్ రెడ్డి, కుప్పం భాస్కర్ యాదవ్, యశ్వంత్‌రెడ్డి, గోపీచౌదరి, నెల్లేపల్లి వెంకటేష్, కె పవన్ కుమార్ రెడ్డి, మారయ్య, భాస్కర్‌రెడ్డి, భాస్కర్ రాయలు, సర్పంచ్ లు టెండుల్కర్, గణపతి రెడ్డి,హిమాల్ రెడ్డి, నాయకులు రామిరెడ్డి, కొట్టే శంకర్‌రెడ్డి,శశి, నరేష్ ,లోకనాథం, బెంగళూరు శ్రీనివాసులు,పుష్ప కాంత్‌రెడ్డిలతో పాటు తిరుపతి రూరల్ వైస్ ఎంపిపి విడుదల మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త పాటి మునీశ్వర రెడ్డి, నాయకులు ఉపేంద్ర రెడ్డి, చిన్నియాదవ్, తులసి రెడ్డి,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బీఎస్పీ పార్టీ పేట జిల్లా అధ్యక్షులు బొదగల శ్రీనివాస్

**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 29 :** రాష్ట్రంలో మొంథా' తుపాను నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల వల్ల నారాయణ పేట జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేట జిల్లా బీఎస్పీ అధ్యక్షులు బొద్దగలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు.అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణం చేయాలి.బి లోతట్టు ప్రాంతాలకు, నిరు ప్రవహిత ప్రాంతాలకు, వాగులు,వంపులు, చెక్ డ్యాముల వద్దకు వెళ్ళరాదు. చెట్ల క్రింద నిల్చోరాదు, కరెంటు వైర్స్ వద్ద నిల్చోరాదు. పాత ఇల్లు, షెడ్లు వంటి వాటిలో నివసించరాదు.వాహనాలు సరైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలి,అధిక వేగంతో వాహనం నడపరాదు. వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెంట్ / సీట్ బెల్ట్ ధరించవలెను. ఇండికేటర్స్ఉపయోగిస్తూ వాహనం నడపాలి.ఎలక్ట్రిక్ పోల్స్, బిట్రాన్స్ఫార్మర్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలి. తడి చేతులతో స్విచ్ బోర్డులను ముట్టుకోరాదు.



# టమాటా మందుతాగి మహిళా ఆత్మహత్య



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 29 :** చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, పెద్దకొండామర్రి కి చెందిన దివాకర్ రెడ్డి భార్య పుష్పావతి(27) టమాటా మందుతాగి ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబ సభ్యుల వివరాల బుధవారం ఇంట్లో ఎటువంటి గొడవలు లేవని,బుధవారం ఉదయం ఇంటి ఆవరణలో మోనోక్రోటోపాస్ మందు తాగి అపస్మారక స్థితి లో పడిఉండగా కుటుంబ సభ్యులు చూసి చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకొని వచ్చి ప్రథమ చికిత్స అందించారు.పరిస్థితి విషమించడంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మృతిచందినట్లు అక్కడ వైద్యులు నిర్ధారించారు. ఐతే పుష్పావతి గత కొన్ని రోజులుగా హెర్నియా తో బాధపడుతుందని,వారి కుటుంబ సభ్యులు తెలిపారు.పుష్పావతి మృతదేహాన్ని ఆవిడ పుట్టినిల్లు దేవరగుడిపల్లికి తీసుకొని వచ్చారు.ఈ విషయం పైన పోస్టుమార్టం చేయాలని మొదటగా పట్టుపట్టిన కుటుంబ సభ్యులు, తర్వాత పెద్దమనుషులు మాట్లాడుకొని రాజీమార్గం చేసుకున్నామని వారు తెలియజేశారు. ఈ విషయం పై పోలీసులు కూడా దేవరగుడిపల్లి కి చేరుకుని,విచారణ చేసి వెనుతిరిగారు. గ్రామంలో విషాదచాయలు అములుకున్నాయి.

# గంగమ్మ గుడి కరునించమ్మ

**ఒకే గ్రామంలో రెండుగుళ్ళు నిర్మాణం**



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 29 :** చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం, గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ, గడ్డంవారిపల్లి లో ఒకే కులానికి చెందిన గ్రామస్తులు రెండు గ్రూపులుగా చేరి బోయకొండ గంగమ్మ దేవస్థానం ను రెండుగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ విషయమై గ్రామంలో రెండు మూడు సార్లు వివాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు పరస్పరం ఒకరి పైన ఒకరు కేసులు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ఈ సమస్యను ఒక వర్గంవారు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లగా జిల్లా కలెక్టర్ వారు చౌడేపల్లి తహసీల్దార్, చౌడేపల్లి పోలీస్ వారు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేసి రెండుగుళ్ళు నిర్మాణం చేసుకోవడానికి రెండు వర్గాలు ఒప్పుకున్నారు. వారివారి ఆలయనిర్మాణం వారు చేసుకొని, పూజలు చేసుకుంటామని తెలియజేశారు.

# మిగితా నిందితులను వెంటనే రిమాండ్ చేయాలి



**నేటి సాక్షి జోగులాంబ గద్వాలబీ :**జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులు పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గట్టు మండలం చిన్నోనిపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా కు చెందిన అక్టోబర్ 3న ప్రియాంక మరణం పైన అనేక అనుమానాలు ఉన్నాయి అని వాటి పైన దర్యాప్తు జరిపి నిందితులు ను వెంటనే రిమాండ్ చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది, కోలేటి ప్రియాంక చనిపోయి నెల రోజులు అవుతున్న నిందితులని ఇంకా అరెస్ట్ చెయ్యకపోవడం చాలా అన్యాయం అని అన్నారు, ప్రియాంక మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి నిందుతులను జైలుకు పంపి ప్రియాంక తల్లిదండ్రులకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు,పోలీస్ లు మొండి వైఖరి వీడి నిందుతులను వెంటనే అరెస్టు చేయాలి,ఒకవేళ అరెస్ట్ చెయ్యకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారాకోలు, చెప్పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వేరో జిల్లా అధ్యక్షుడు బండారి సునంద్ , బి,ఎస్,పి, నాయకులు ఏసురాజు, బి,ఆర్,ఎస్, నాయకులు గంజిపేట రాజు, స్వేరో ఫోక్ పర్సన్ వేమన్న, తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన..

**బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోని సాయి గార్డెన్ లో దొమ్మటి మల్లయ్య రెండో కుమార్తె దివ్య నవీన్ వివాహానికి బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ మరియు, మురళీధర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంకటి గణేష్, దొమ్మటి బాబు, తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికై కాల్ సెంటర్

- **కలెక్టరేట్లో కాల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్ల లో ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, సివిల్ సప్లై అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు సంబంధిత అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన డీపీవో గా వై. రేవంత్ బాధ్యతలు స్వీకరణ



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు)** :పంచాయతీ రాజ్ కమీషనర్ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి గా బుధవారం నూతన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది మరియు మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికారు.

# భూమన కరుణాకరరెడ్డి ఆశీస్సులు అందుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వైస్సార్సీపీ స్టేట్ స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నియమితులైనసందర్భంగా టీటీడీ మాజీ చైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి శుభాశీస్సులు అందుకున్నారు హర్షిత్ తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి వైఎస్ఆర్సీపీ చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు గూడూరు రఫీ,వినోద్ కుమార్,యశ్వత్ రెడ్డి,శేష రెడ్డి ,ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ నరేశ్,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎస్టీ సెల్ ఎగ్జిక్యూటివ్ నంబర్ వెంకటరమణ నాయక్ తదితరులు ఉన్నారు.

# ఉప ముఖ్యమంత్రిని భట్టి ని కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..ఇటీవల కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి ఎడమ కాలువ నిర్మాణ భూ సేకరణ 35 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలపగ నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులు వారికి ప్రభుత్వ విప్ వివరించడం జరిగింది.

# అంతరాష్ట్ర దొంగల ముఠా నాయకుడు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్**



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు)** :జగిత్యాల జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో చోరీలకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.గతంలో మహారాష్ట్ర నాందేడ్ బాస్మతి ధర్మాబాద్ లో సైతం దొంగతనాలు చేసినారు.పలుమార్లు జైలుకు వెళ్లిన నేర చరిత్ర కలదు.జగిత్యాల మండలం ధరూర్ గ్రామంలో కొద్ది రోజుల క్రితం వరుసగా 4 ఇండ్లలో జరిగిన దొంగతనాలు మరియు మెట్పల్లి వైన్ షాప్ దగ్గర ఇండ్లలో దొంగతనం చేసిన నిందితుడు.నిందితుడు పేరు మురుకులే అనిల్, బాస్మతి తాలూకా హింగోలి డిస్టిక్ మహారాష్ట్ర కు చెందిన వాడు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి,**

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.

## పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు

జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు గ్రామాల పెద్దలతో కలిసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు.

## జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు

అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు:ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దు. సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి. పాతబడిన ఇండ్లు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దు. ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలి.వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి.ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# మొంత తుఫాన్ బీభత్సం పరిశీలించిన కొత్తపల్లె ఎంపిడిఓ



**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 29 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలం లోని మొంతా తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మెలకువగా ఉండి. తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. అయితే బుధవారం, మరియు గురువారం కురిసిన వర్షాలకు కొత్తపల్లె ఎంపిడిఓ మేరీ మరియు కొత్తపల్లె స్పెషల్ ఆఫీసర్ చింతామణి గారు కొత్తపల్లె గ్రామాలు అదికంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షాలు ఎక్కువగా పడటం వలన ప్రజలకు తగిన సూచనలు జాగ్రత్తలు, తెలియపరిచారు. మరియు గ్రామ పంచాయతీల కు తగిన విధంగా జాగ్రత్తలుచెప్పడం జరిగింది.కొత్తపల్లి ఎంపిడిఓ మేరీ గారు చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఈరోజు వీధి నిర్వహణలో భాగంగా ఆత్మకూరు చుట్టుప్రక్కల అదికంగా వర్షాలు పడటంతో కొత్తపల్లి ఎంపిడిఓ గారు విధి నిర్వహణ తో పాటూ స్పెషల్ ఆఫీసర్ చింతామణి గారు మంతా తుఫాన్ వరదల కారణంగా పాములపాడు మీదుగా వెళ్ళవలసి వచ్చింది. ఇక్కడ ఉన్నటువంటి పాములపాడు మండలానికి చెందినటువంటి చెలిమిళ్ళ, ఇస్కాల బోనాసి వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. కాబట్టి ఇక్కడి పరిస్థితి కూడా వారి ఉన్నతాధికారులకు ఈ సమస్య చెప్పడం జరిగింది. పాములపాడు మండలంలో చెల్లిమిళ్ళ, ఇస్కాల గ్రామాలలో మొంథా ప్రభావం చూపగా.. బావనాసి వాగు ఉప్పొంగి రోడ్లపై వరద ప్రవాహం ప్రవహిస్తుంది. లోతట్టు గ్రామాలు వరద ఉధృతి పెరిగి వరదల చిక్కుకున్నాయి. పంటలు నీటిలో నానుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవు తున్నారు. తుఫాన్ తీరం వల్ల భావన శివాగు ఉప్పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కాలనీలో వరద ప్రవాహం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , మరియు తర్వాత కొత్తపల్లె గ్రామాల్లో పర్యటించి తగిన విధంగా ఎలాంటి హానీ ప్రజలకు హాని కలుగకుండా ఉండటానికి దగ్గర ఉండి ఎంపిడిఓ మేరీ, స్పెషల్ ఆఫీసర్ చింతామణి గారు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.వారి వెంట అధికారులు పాములపాడు మండలంలో నీ, చెలిమిళ్ళ సచివాలయం పంచాయతీ సెక్రటరీ కృష్ణప్రియ, ప్రేమ కుమార్, డిజిటల్ అసిస్టెంట్, మరియు వీఆర్వో మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ ఓ ఆర్ డి.సుబ్బారావు, ఆర్ స్ డబ్ల్యూ ఏ ఈ జ్యాబెద్ వెంట ఉన్నారు..

# వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

- **మొంథా తుఫాన్ ప్రభావంతో ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి వాగు వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ప్రభుత్వ అధికారులు**

**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 29 :** మొంథా తుఫాన్ ప్రభావంతో భవనాసి వాగు వరద ఉధృతితో పాములపాడు మండలంలోని, ఇస్కాల నందీశ్వర ఆలయం దగ్గర, చెలిమిల్లా రహదారిపై ప్రవహిస్తున్న ప్రాంతాలను నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, పంచాయతీరాజ్ శాఖ డిఇ-హెచ్డి.ఈరన్న, మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎంపీడీవో ఎం.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, వెటర్నరీ డాక్టర్ పి.భాస్కర్, ఈ ఓ ఆర్ డి-ఎం.సులోచన, పి ఆర్ ఏఈ-బి.వి.యన్.రాఘవేంద్ర ప్రసాద్, పిఐయు ఇంజనీర్ లు-టి.ఏ. వహీద్ భాష, శ్రీదేవి, వెంకటరమణ, తదితరులు పరిశీలించడం జరిగింది.ఈ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నియోజకవర్గ మండల అధికారులు పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే మార్గాలు కంబాలపల్లె గ్రామం నుండి ఇస్కాల గ్రామానికి వెళ్లే మార్గంలో నందీశ్వరాలయం దగ్గర భవనాసి వాగు ఉధృతితో ఆలయము, పంట పొలాలు నీట మునిగి సముద్రంలో నీరు ప్రవహిస్తున్నది. దీని కారణంగా కే.సి. కెనాల్ వృధా నీరు తెలుగు గంగ మీద ఉన్న సూపర్ పాస్ వంతెన ద్వారా భవనాసి వాగుకు వెళ్ళేది, కానీ భవనాసి వరద నీరు రివర్స్ గా ప్రవహిస్తుండడంతో తెలుగు గంగ బ్రిడ్జి మీద, ఇతర ప్రాంతాల ద్వారా ప్రవహించి మొక్కజొన్న, వరి పంటలను ముంచేత్తడం జరిగింది. అదేవిధంగా పాములపాడు నుండి కొత్తపల్లి మండలానికి వెళ్లే చెలిమిల్ల రహదారిపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం కారణంగా భవనాసివాగు





పోటెత్తి వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పాములపాడు కొత్తపల్లి మండలాలలోని దాదాపు 22 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ భవనాసి వాగు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న రహదారులు, పంట పొలాలు జలదిగ్బంధంలో మునిగిపోవడంతో పోలీస్, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలకు ఈ ప్రాంతాల గుండా వెళ్ళవద్దు అని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.మొత్తానికి గత ఆరు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాల వలన రైతుల పంట పొలాలు నాశనమై, భారీ నష్టాన్ని మిగిల్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల టిడిపి నాయకుడు మేకల.జాన్ బాబు, సమాజ సేవకుడు-కలబండి.అంకన్న, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- బుచ్చినాయుడు కండ్రిగ , కారణిమిట్ట గ్రామ లోని తుపాన్ ప్రభావం కారణంగా నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** బుచ్చినాయుడు కండ్రిగ , కారనిమిట్ట అక్టోబర్ 29 : బుచ్చినాయుడు కండ్రిగ , కారనిమిట్ట గ్రామ లోని తుపాన్ ప్రభావం కారణంగా నీట మునిగిన వరి పంట పొలాలను సూళ్లూరుపేట ఆర్ డి ఓ కిరణ్మయి తో కలిసి పరిశీలించిన అనంతర జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. తుపాను ప్రభావం వరి పైరు కుళ్ళు పోయి నష్టపోయిన రైతులు రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకున్న వారికి 80 శాత సబ్సిడీతో వరి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందనీ తెలిపారు. కలుజు కారణంగా పంట పొలాలకు నీరు రావడం జరిగిందని అన్నారు. నీరు పొలాలకు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల అవసరం మేరకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని తెలిపారు. రైతుల వరి సాగు విధానం, నీటి పారుదల గురించి వివరంగా రైతులను జిల్లా కలెక్టర్ అడిగి తెలిసికొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారీ షణ్ముగం, తదితరులు పాల్గొన్నారు.

# బావ బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళనం



**నేటి సాక్షి - మేడిపల్లి గణేష్ గొల్లపల్లి :** మొన్నటి వరకు ఫ్రెండ్షిప్ గాజులు, వదిన మరదలా చీరలు, అమ్మమ్మ మనవళ్ళ చక్కర కుడుకలు, ఇలా చాలానే చూసాం. నాగరాజన్న కాస్త వినూత్నంగా ఆలోచించి బావా బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళనాన్ని భీమారం మండలం రాజలింగంపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త కస్తూరి నాగరాజు కులాలకు ఆతీతంగా వరుసకు బావ-బామ్మర్దులైన వారందరినీ ఒకచోట చేర్చి సన్మానం చేసి, విందు ఇచ్చి ఘనంగా సత్కరించారు. నాగరాజుకు గత 25 సంవత్సరాల నుండి రాజలింగంపేట గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కులాలకు అతీతంగా బావ బామ్మర్దులు సత్కరించి ఆప్యాయతను చాటారు. నాగరాజును బావ బామ్మర్దులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గజం శంకర్, ఎన్ఆర్ఐ మల్లేష్ కోరెపు,బండారి శేఖర్,క్యాతం సత్తిరెడ్డి,గండ్ర సురేందర్ రావు,చిలివేరి భూమయ్య,అంబటి భూమయ్య, రమేష్,వోలవేని తిరుపతి,నేరెల్ల మహేష్ గౌడ్,రాజు, నారాయణ, సత్తయ్య, గంగారాం,రవి,బండపెల్లి సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకు అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల:** నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య,గాజుల కృష్ణరెడ్డి జిల్లాలో బిఆర్ఎస్వీ రాష్ట్ర పిలుపు మేరకు బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో చేపట్టిన హలో విద్యార్థి-చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ను 500 పైగా విద్యార్థులతో గద్వాల కలెక్టరేట్ కార్యాలయంను ముట్టడి చేయడం జరిగింది.అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ ముట్టడి కార్యక్రమంనకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, గాజుల కృష్ణ రెడ్డి,గంజిపేట రాజు, మైనారిటీ రాష్ట్ర నాయకులు అతికూర్ రహమాన్, ప్రేమలత, హాజరైనారు మరియు నాయకులు రంగస్వామి, కిరణ్, మల్దకల్, సాయన్న, పైపాడు రాజు,బసీర్, వి. రాజు, వీరేష్, ఆఫ్రిద్, రహీమ్, భువన మరియు విద్యార్థులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రైవేట్ కాలేజీలకు ఇంతవరకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం దుర్మార్గం. దీనివల్ల ఈరోజు రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు మూతపడడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఉంది అని అన్నారు.విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ఇస్తానని మోసం.విద్యారంగానికి 15% బడ్జెట్ కేటాయిస్తానీ మోసం. 18 ఏళ్లకు పైబడిన చదువు కుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని మోసం. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం. సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని మోసం. ఈరోజు రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీ ల యజమాన్యాలు కాలేజీలను మూత చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం రేవంత్ రెడ్డి సర్కార్కు సిగ్గుచేటు అని అన్నారు.విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి. విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ పనులు చేసిన తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది కానీ విద్యాసంస్థ యాజమాన్యం లకు మాత్రం ఫీజురీయిఒబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు..ఒక వైపు గురుకుల పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తు మరో వైపు SC, ST, BC పేద విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ ఇయ్యాక దాదాపు 22 నెలలు డిగ్రీ పూర్తి అయినా విద్యార్థులు పై చదులకు పోవడానికి TC లు ఇయ్యకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం చేస్తున్నా రేవంత్ రెడ్డి.. 22 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి..విదేశీ విద్యను అభ్యసిస్తునటువంటి అంబేద్కర్ స్కాలర్ షిప్ ఎస్సీ, ఎస్టి,బీసీ, జ్యోతిరావు పూలే స్కాలర్ షిప్, మైనారిటీ సీఎం విద్యార్థులకి గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్నటువంటి 350 కోట్ల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులను మోసం చేసిన దుర్మార్గమైన ప్రభుత్వం. వారు ఎవరైతే పది పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పిజి పాస్ అయితే లక్ష రూపాయలు, పీహెచ్డీ ఎం ఫీల్ పాస్ అయితే 5 లక్షలు ఇస్తా అని ఇవాళ నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం. దేశంలో అత్యధికంగా క్రిమినల్ కేసులు రేవంత్ రెడ్డి మన రాష్టానికి హెూం శాఖ మంత్రిగా కొనసాగడం దురదృష్టకరమైన అన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 15 లక్షల విద్యార్థులకు 8000 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు. బడుగు బలహీన వర్గాలు చదువుకునే విద్యార్థుల పైన రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధించడం దుర్మార్గమని అన్నారు.పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు.

# ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి




## జిల్లా కార్యదర్శి రమేష్..

**నేటి సాక్షి జూపాడుబంగ్లా 29 :** దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి భారత దేశ కార్మిక సంఘం ఏఐటియుసి 1920 అక్టోబర్ 31న ఏర్పడిందని 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని నంద్యాల జిల్లా లో వాడవాడల అన్ని రంగాల కార్మికులు పథకావిష్కరణ చేసి జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య,ఎం రమేష్ బాబులు పిలుపునిచ్చారు.. బుధవారం పట్టణం లో ముఖ్య నాయకులతో కలిసి వారు మాట్లాడారు.. నంద్యాల జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో కార్మిక అడ్డాలో ఏఐటీయూసీ జెండాలు ఆవిష్కరించి ఊరేగింపులు సభలు సమావేశాలు నిర్వహించి కార్మిక ఐక్యతను చాటి ఏఐటియుసి పోరాట చరిత్రను అశేష త్యాగాలను తెలియాజెసేలాగు వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని. అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు హరిస్తు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లుగా మార్చి కార్పొరేట్ కనుకూలంగా మార్చిందన్నారు. పాలకుల విధానాలు పైన కార్పొరేట్ యాజమాన్యలు చేస్తున్న కార్మిక శ్రమదోపిడి పై కార్మిక ఐక్యతను చాటే విధంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు భాస్కర్, శ్రీను, మక్బుల్ భాష ప్రతాపు తదితరులు పాల్గొన్నారు..

# ఇసుక అక్రమ రవాణాపై చందుర్తి పోలీసుల ఉక్కుపాదం...

## ఇసుక ట్రాక్టర్‌తో సహా ఇద్దరు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు..

## ప్రకటన విడుదల చేసిన ఎస్ఐ జే.రమేష్..

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చందుర్తి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం చందుర్తి మండలం ముడపల్లి గ్రామ శివారులో హెడ్ కానిస్టేబుల్ టి. రామస్వామి తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముడపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు శ్రీకాంత్, ట్రాక్టర్ యజమాని పల్లెపు వెంకటేష్ ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు గుర్తించారు. హెడ్ కానిస్టేబుల్ రామస్వామి మరియు సిబ్బంది వారిని పట్టుకొని, స్థానిక పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించారు. అనంతరం ఇసుక ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్, యజమానిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేశారు. విచారణ పూర్తయిన తర్వాత నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జె. రమేష్ తెలియజేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అనుమతి లేకుండా ఎవరూ ఇసుకను తరలించవద్దని ఈ సందర్భంగా ఎస్సై రమేష్ హెచ్చరించారు..

# ఎస్ఎంసి చైర్మన్ శ్రమదానం



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 29 :** మజగదేవపూర్ మండలంలో ఇటిక్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ముందు మొంథా తుపాన్ వల్ల భారీ వర్షం కురవడం వల్ల పాఠశాల ముందు మురికి కాల్వలు నిండి రోడ్డుపై నీరు ప్రవహిస్తుంది. వర్షం నీరు పాఠశాలలో కూడా నిల్వడంతో ఎస్ఎంసి చైర్మన్ నాగమణి రాజు స్పందించి వర్షం నీరు పోయేలా శ్రమదానం చేపట్టారు. మురికి కాల్వలో నీరు నిల్వకుండా శుభ్రం చేశారు. ఎస్ఎంసి చైర్మన్ గా పాఠశాల అభివృద్ధికి, గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, సోమయ్య ఎస్ఎంసి సేవను అభినందించారు.

# వర్షంలో తడిసిపోయిన విద్యార్థులు.


## మధ్యంతరంగా హాలిడే ప్రకటించిన జిల్లా కలెక్టర్.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన తర్వాత క్లాస్ రూమ్ లోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ అధికారులు సెలవు ప్రకటిస్తే ఇప్పుడు ఆ విద్యార్థులు వర్షంలో ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక సతమతమవుతున్నారు. వికారాబాద్ జిల్లాలో ఇలాంటి సంఘటనలు ఇప్పటికే చాలా పలమార్లు జరిగాయి. ఉదయం పాఠశాలకు విద్యార్థులు రాకముందే సెలవు ప్రకటిస్తే బాగుంటుందంటున్న విద్యార్థులు తల్లిదండ్రులు. ప్రభుత్వ పాఠశాలకు మోడల్ స్కూల్ కు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం రోడ్డుపైన నిలుచున్న దృశ్యాలు ఇకముందు ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలి.

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా

## మూడు నెలల చిన్నారి గుండె సంబందిత వైద్యం కోసం



**నేటి సాక్షి నంద్యాల జిల్లా అక్టోబర్ 29 :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు గ్రామానికి చెందిన గజ్జెల మల్లేశ్వరి కుమారుడు 3 నెలల చిన్నారి ( భూమా యశ్వంత్ రెడ్డి ) కొద్ది రోజుల నుండి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుపతిలోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ సెంటర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. తప్పనిసరిగా సర్జరీ (ఆపరేషన్) చేయాలని వైద్యులు చెప్పడంతో ఆర్థిక ఇబ్బందితో బాధపడుతున్న చిన్నారి తల్లి నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ కాల్ చేసి విషయం చెప్పిన వెంటనే స్పందించిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి %బాజ% కోసం ఎంపీ లెటర్ ఇచ్చి విజయవాడలో సంబంధిత అధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడి అవసరమైన రెండు లక్షల రూపాయలను (2,00,000) గుండె ఆపరేషన్ కోసం మంజూరు చేయించడం జరిగింది.తమ బాధను అర్థం చేసుకొని ఆపరేషన్ కోసం LOC మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి గజ్జెల మల్లేశ్వరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మొంథా తుఫాను తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఏఓ వసంతరావు



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 29 :** మొంథా తుఫాను వల్ల ఆటు చేతికందే పంటలు, ఇటు యాసంగి సాగు పంటలకు నష్టం వాటిల్లుతుంది. రెండు రోజులుగా కురు-స్తున్న వర్షాలకు రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పత్తి ఏరిన రైతులు ఇంట్లో నిల్వ చేసుకున్న వర్షం వల్ల పత్తి తడిచే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అలాగే చెనులో పత్తి తడిచిపోయి గిట్టుబాటు రాదని దిగులు చెందుతున్న నేపథ్యంలో జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి వసంతరావు తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరుస్త వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దున, రైతులు పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలి. పొలం నుండిమురుగు నీటిని వీలైనంత వరకు త్వరగా పొలం నుండి తీసివేయాలి. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున యాసంగి పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం మరియుఎ-రువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. అధే విధంగా రైతులు చెట్ల క్రింద నిలబడరాదు. మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు. తాత్కాలికంగా కోసిన పంటను మార్కెట్ కి తరలించడం వాయిదా వేసుకోవాలి. ఇప్పటికే మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.జిల్లాలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓమోస్తరుస్త వర్షాలు మరియు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున తాత్కాలికంగా పంట కోతలను వాయిదా వేసుకోవాలి వర్షాలు ఆగిన తరువాత పత్తి, ఇతర ధాన్యాన్ని సరైన తేమ ఉండే విధంగా ఆరబెట్టుకొని తరువాత కోసుకొని సురక్షిత ప్రాంతానికి తరలించుకోవాలి. అలుగు పారుతున్న చెరువులలో మట్టి కోతను నివారించడానికి ఇసుకనింపిన సంచులను తాత్కాలిక అడ్డుకట్టలుగా వేసుకోవాలి. రోడ్లు, కల్వర్టులు వంతెనలు మొదలగు వాటిపై నీరు పారుతునట్లయితే వాటిపై నడవడం లేదా వాహనం ద్వారా నీటి ప్రవాహం దాటవద్దు. వేరుశనగ, కుసుమ, శనగ, ఆవాలు మరియు మొక్కజొన్న పంటలను నవంబర్ 15వ తేదీవరకు విత్తుకోవచ్చు.

# ప్రజల భద్రతే ముఖ్యం... ఎస్ఐ. కే. సురేష్ బాబు





**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 29 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఆ తర్వాత ఒక్కసారిగా మారిపోయింది. అప్పటి వరకు వర్షం పడినా ఆ తర్వాత నుంచి మేఘాలు కమ్ము కు వచ్చి ఈదురు గాలులతో వర్షం పడింది. సాయంత్రానికి గాలులతోపాటు వర్షం కూడా తీవ్రమైంది. పాములపాడు మండలంలో చెల్లిమిళ్ళ, ఇస్కాల గ్రామాలలో మొంథా ప్రభావం చూపగా.. బావనాసి వాగు ఉప్పొంగి రోడ్లపై వరద ప్రవాహం ప్రవహిస్తుంది. లోతట్టు గ్రామాలు వరద ఉధృతి పెరిగి వరదల చిక్కుకున్నాయి. పంటలు నీటిలో నానుతుండటంతో రైతులు కన్నీటి పర్యంతమవు తున్నారు. తుఫాన్ తీరం వల్ల భావన శివాగు ఉప్పొంగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కాలనీలో వరద ప్రవాహం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ బాబు , ఎంపీడీవో చంద్రశేఖర్, అధికారులు సూచించారు. మండలంలో తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురుస్తోంది. దీంతో పంటలు పూర్తిగా దెబ్బతినిపోయాయి. పౌర జీవితం స్తంభించిపోయింది. వర్షంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. రోజువారి కూలీలు, ఉద్యోగులు, వ్యాపారులు , రైతులు ఇబ్బందులకు గురయ్యారు.ఇస్కాల, చెలిమిళ్ళ గ్రామాలలో వరద నీరు పంట పొలాల్లో ప్రవహించి రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగి భారీ నష్టం వాటిల్లింది. పొలాల్లోని వరద నీరు రహదారి వెంట ప్రవహించడంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు చేసేందుకు అవస్థలు పడ్డారు. రోడ్డు నీరు ప్రవహించడంతో రాకపోకలు స్తంభించాయి.కొందరు రైతులు ధాన్యం తడవకుండా వర్షంలోనే పట్టాలు కప్పే ప్రయత్నం చేశారు. మరి కొందరు పట్టాలపై ఉన్న నీటిని తొలగించుకుంటూ ధాన్యం వద్దే జాగరణ చేశారు. ఎస్ఐ సురేష్ మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి వరద ప్రవాహం ప్రవహిస్తున్న ఆయా గ్రామాలలో నివాసం ఉంటున్నవారిని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు రోడ్డు పై వరద ప్రవాహం విపరీతంగా ప్రవహిస్తున్నాడంతో వాహనదారులు ఎటువంటి పరిస్థితుల్లో వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించవద్దని అన్నారు. అలాగే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కావున ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని వరద ప్రవాహం తగ్గేవరకు అందరూ సురక్షితంగా ఉండాలని అంతేకాకుండా పాములపాడు సర్పంచ్ కుమారుడు రాజశేఖర్ కూడా ఉన్నారు. కృష్ణరావుపేట గ్రామంలో వర్షపు నీళ్ళు విపరీతంగా ఆగిన చోట సర్పంచ్ ఎస్ఐ సురేష్ బాబు , ఎంపీడీవో చంద్రశేఖర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు ఇటువంటి అంతరాయం కలవకుండా జెసిపి సాయంతో కాలువలు ఏర్పాటు చేశారు.

# మొంథా తుఫాను ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **తెలంగాణ శాసనసభ పతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తమ తమ పరిధిలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలి.ముఖ్యంగా పోలీసు, రెవిన్యూ, విద్యుత్, సాగునీటి శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారం తీసుకుని అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలి.లో కాజ్ వే లు, కల్వర్టులు, చెరువు అలుగుల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలి, అవసరమైన చోట్ల సిబ్బందిని కాపలాగా నియమించాలి.వర్షాలు తగ్గే వరకు ప్రజలు తమ ఇళ్ళలోనే ఉండాలి, బయటకు రాకండి. అత్యవసరమైతే, తగు జాగ్రత్తలతో ప్రయాణాలు చేయండి.చెరువులు, వాగులు, నీటి వనరుల సమీపానికి వెళ్ళవద్దు. కరంటు స్తంభాలను తాకవద్దు.వర్షాలకు సాగులో ఉన్న పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతినకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రభుత్వ అధికారులు మీకు 24 గంటలు అందుబాటులో ఉంటారు, సహాయం అవసరమైన ప్రజలు వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులను సంప్రదించండి.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి..**
- **కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి..**
- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

కలెక్టర్ రాజకుమారి.



**నేటిసాక్షి :** మొందా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని నంద్యాల జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి పేర్కొన్నారు. మహానంది మండలంలోని నంది పల్లె గ్రామంలో కలెక్టర్ వి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజల నివాస ప్రాంతాల్లోకి వరద నీరు ప్రవేశించిన దృష్ట్యా వారి వివరాలు స్థానిక రెవెన్యూ ,పోలీస్, వ్యవసాయ శాఖ సమగ్ర, పారదర్శక విచారణ జరిపించి అర్హులైన వారందరికీ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆస్తి పంట నష్టం వివరాలను స్థానిక అధికారులు నివేదిక రూపంలో వెంటనే అందజేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. త్రాగునీరు పారిశుధ్యం తదితర అంశాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తుఫాను ప్రభావంతో గ్రామాల్లో పారిశుధ్య , ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గాజులపల్లె రైల్వే స్టేషన్ లో నివసిస్తున్న చెంచు కాలనీ వాసులకు అల్పాహారం, భోజనం, దీంతోపాటు నంది పల్లె గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతంలోని కాలనీవాసులకు భోజన సౌకర్యాన్ని దాతలు మరియు రెవెన్యూ సహాయ సహకారాలతో కల్పించినట్లు మండల తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా కేసీ కెనాల్ అభివృద్ధి ప్రాజెక్టు చైర్మన్ రామలింగారెడ్డి ఎంపీడీవో దౌలత్ మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నంది పల్లె గ్రామ టిడిపి నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఇతర అధికార అనధికార వ్యక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి రూరల్‌లో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చిగురువాడ వద్ద స్వర్ణముఖిపై తాత్కాలిక వంతెన పరిశీలన

కుంట్రపాకంలో వరదలతో నీట మునిగిన ఇళ్లు సందర్శన



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)** తిరుపతి రూరల్ మండలంలో మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలన్ను చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ముందుగా చిగురువాడ వద్దనున్న స్వర్ణముఖి నదిపై కూలిన వంతెనను ఆయన పరిశీలించారు. అనంతరం కుంట్రపాకం పంచాయతీలో పర్యటించిన ఆయన నీట మునిగిన గోపాల్ ఇంటిని పరిశీలించారు. కుంట్రపాకం సమీపంలోని చెరువు, పెద్ద కాలువ నీళ్లు ఆ ఇంటిని చుట్టేయడంతో అందులో నివాసముంటున్న వారు పాముల బెడదతో భయం భయంగా గడుపుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న ఆయన స్థానిక సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, మైనారిటీ నేత కరమల వల్లీలకు ఒక మోటారు సాయంతో ఆ నీటిని బయటకు పంపించేలా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన వర్షం తాకిడికి ఇంకా ఎవ్వరికైనా ఇబ్బందులు కలిగాయా..? అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం కూలిన వంతెనకు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయగా ఆ వంతెనపైనే వాహనాలు అన్నీ వెళుతుండటం, స్వర్ణముఖి నదిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో శాశ్వత వంతెనలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే వంతెనలు అన్నీ బాగు చేస్తామని మాట ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడుస్తున్నా ఇంకా ఎందుకు నిర్మాణ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో శాశ్వత వంతెనల నిర్మాణం ఆలస్యమైందని గగ్గోలు పెట్టిన వారంతా అధికారంలోకి రాగానే ఆ వంతెనల నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించలేదో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర పార్టీ నాయకులు ఉపేంద్రరెడ్డి, జిల్లా బీసీసెల్ అధ్యక్షులు చిన్నియాదవ్, మండల వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, చిగురువాడ పంచాయతీ పార్టీ అధ్యక్షులు ముచ్చేలి ధరణీకుమార్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ముచ్చేలి కిరణ్‌కుమార్ రెడ్డి, తులసీరామిరెడ్డిలతో పాటు కుంట్రపాకం నుంచి సర్పంచ్ శుభ పద్మనాభరెడ్డి, కరమల వల్లీ, ఎంపీటీసీ రెడ్డెయ్య, రఫీ, మురళి, కళావతి, ఎం.లక్ష్మీ, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, రాజా ప్రభాకర్ రెడ్డి, భరత్, లక్ష్మయ్యలతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.